# పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర -కడప : కడప నగరంలోని రిమ్స్, చిన్నచౌకు పోలీస్ స్టేషన్, చింతకొమ్మ దిన్నె పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా ఎస్.పి పోలీ స్ స్టేషన్లలో రికార్డులు పరిశీలించారు. నూతనంగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బి. ఎన్.ఎస్) పై అవగాహన పెంపొందిం చుకోవాలని పోలీ స్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్.పి గారు సూచిం చారు. ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడి, వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకోవాలి. అత్యధిక ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశం. రోడ్డు ప్రమాదాల నియం త్రణకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించిన జిల్లా ఎస్.పి. రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నగర

-2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 26, జులై 2024 | 8 పేజీలు


# అన్ని రంగాల్లో జిల్లాను టాప్-5 లో నిలపాలి..!

## ప్రైమరీ సెక్టార్ల అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రాధాన్యతా రంగాలను అన్నివిధాలా పటిష్టం చేసి.. రాష్ట్రంలో జిల్లాను టాప్-5 లో నిలపాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని గ్రీవిన్స్ సెల్ హాలులో.. జేసి అదితి సింగ్ తోకలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి.. అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో.. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, పనుల పురోగతి, సాధించిన ప్రగతి.. తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ శాఖ పరిధిలో.. జిల్లాలో ఖరీఫ్ సాగుబడిని పెంచడంతో పాటు అధిక దిగుబడులను సాధించేలా.. యాజమాన్య పద్ధతులను రైతులు పాటించేలా అవగాహన పెంచాలన్నారు. ప్రతి రైతు కూడా.. సాగుచేసే పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ తో పాటు.. ఈ-కేవైసి ప్రక్రియను పూర్తి చేయించాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రాల (ఆర్.ఎస్.కె.) ద్వారా.. వ్యవసాయ, ఉద్యాన రంగ సేవలను విస్తృతం చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ కు సరిపడా ఎరువులు, పురుగు మందులు కొరతలేకుండా నిల్వలు ఉంచాలన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులను రైతులకు అందించడమే కాకుండా.. వారి అవసరాలకు అనుగుణంగా బ్యాంకుల ద్వారా రుణాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిపి.. సమ్మిళిత సాగుబడులను ప్రోత్సహించాలన్నారు. అలాగే సాయిల్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్స్ (ఎస్.డబ్ల్యు.పి.సి.) నిర్వహణను పెంచాలన్నారు. జిల్లాలోని ఎఫ్.పి.ఓ. లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో అధికారులు రైతులతో మమేకమై వారికి సలహాలు, సూచనలు అందించాలన్నారు. జిల్లాలో అధిక శాతం ఉద్యాన పంటలు సాగులో ఉండడంతో.. సంబంధిత అధికారులు ఆయా పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో ప్రవేశపెడుతున్న "న్యూట్రీ గార్డెన్స్" సాగుబడికి విద్యాశాఖాధికారుల సమన్వయంతో మంచి ఫలితాలను తీసుకురావాలన్నారు. ఏపిఎంఐపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సన్న చిన్నకారు రైతులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వర్షపాతం సంతృప్తికరంగా నమోదు అయ్యే పరిస్థితులు తక్కువగా ఉండడంతో.. సూక్ష్మ సేద్యం ద్వారా సాగుబడి విస్తీర్ణాన్ని పెంపొందించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పశుభీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. సంచార పశువైద్య శాలల ద్వారా గ్రామస్థాయిలో.. సేవలను విస్తృతం చేయాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా.. రైతులకు సీజన్ల వారీగా అవసరమైన అన్ని రకాల ఎరువులను, పెస్టిసైడ్స్ ను అన్ని రైతుసేవా కేంద్రాల పరిధిలో అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా.. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సజావుగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. వరి, ఇతర రబీలో పండిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ... ప్రోత్సాహకాన్ని అందిస్తూ... ఆయా రంగాల్లో నైపుణ్య శిక్షణతో పాటు, పెట్టుబడి మొత్తాన్ని అందించేందుకు

-5లో

# భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా

విశాలాంధ్ర-మదనపల్లె: రెవెన్యూ అధికారులు భూ సమస్యలు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని హెచ్ ఎన్ ఎస్ ఎస్ కార్యాలయంలో మదనపల్లి సబ్ డివిజన్ కు సంబంధించిన భూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక

-5లో

# రాష్ట్రంలో ప్రైవేట్ బస్సుల దోపిడీని అరికట్టాలి

### మంత్రి రాంప్రసాద్‌కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య వినతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో ప్రైవేట్ బస్సుల దోపిడీని అరికట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ బస్సుల దోపిడి నానాటికి పెరుగుతుందని, డిమాండ్ ను బట్టి ప్రైవేట్ ట్రావెల్స్ ఆపరేటర్లు టికెట్ల ధరలు పెంచేస్తున్నా రన్నారు. విమాన చార్జీలకు తీసిపోనట్లుగా అధిక మొత్తంలో బస్సు టికెట్లు ధరలు పెంచి ప్రయాణికుల ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. రవాణా శాఖ అనుమతులు లేనప్పటికీ పలు సర్వీసులు నడుస్తున్నాయని ,తనిఖీ చేయాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. సంక్రాంతి దసరా వంటి పండుగ సీజన్లో టికెట్ చార్జీలు అధికంగా పెంచేస్తున్నారని, పండుగ పబ్బాలతో పని లేకుండా ప్రయాణికుల డిమాండును బట్టి రేట్లు పెంచేసి దండుకుంటున్నారు. వరుసగా రెండు మూడు రోజులు సెలవులు వస్తే చాలు ప్రైవేట్ ట్రావెల్స్ కు పండుగే పండగ అని, సెలవులకు విజయవాడ హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్ళే వారిని దృష్టిలో ఉంచుకొని ఈ దోపిడీ పర్వాన్ని కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ బస్సుల టికెట్ల ధరలను నియంత్రించాలని, అధిక టికెట్ ధరలను నియంత్రించాలని మంత్రిని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

# సైబర్ నేరాల కట్టడికి విస్తృత అవగాహన కార్యక్రమాలు

### ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర:-కడప: సైబర్ నేరాల కట్టడికి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ గారు ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఎస్.పి గారి క్యాంపు కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఐ.టి కోర్ టీమ్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, టెక్నికల్ ఎనాలిసిస్ వింగ్ విభాగాల పనితీరుపై పోలీస్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో

-5లో

# 46 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

### - బద్వేల్ నుండి కర్ణాటక తరలి వెళ్తున్న రేషన్ బియ్యం లారీనీ స్వాధీనం చేసుకున్న రామాపురం పోలీసులు .

### - లక్కిరెడ్డిపల్లి బియ్యం గోడన్‌కు లారీ తరలింపు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: బద్వేల్ నుండి కర్ణాటక కు వెళుతున్న 850 బస్తాల రేషన్ బియ్యం ను గురువారం మధ్యాహ్నం రామాపురం మండలంలోని గువ్వలచెరువు సమీపంలోని గోపగుడిపల్లె చెక్ పోస్ట్ వద్ద రామాపురం ఎస్సై లక్ష్మీప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా రేషన్ బియ్యం గోనే సంచులు మార్పిడి చేసి పట్టసంచుల్లో నింపిన బియ్యం లారీని స్వాధీన పరచుకొన్నట్లు రాయచోటి ఎన్ఫోర్స్మెంట్ తాసిల్దార్ కృపావతి పేర్కొన్నారు. పట్టుబడిన బియ్యం లారీని రామాపురం పోలీసులు, గోపగుడిపల్లె వీఆర్వో చిన్న సాగర్ లు లక్కిరెడ్డిపల్లి బియ్యం గోధాము కు తరలించినట్లు తెలిపారు. పేదలకు చేరాల్సిన 46 టన్నుల రేషన్ బియ్యం పక్కదారి పట్టడం పై అధికారులు ఒక్క సారిగా విస్మయానికి గురయ్యారు. అన్నమయ్య జిల్లా మేనేజర్ శ్రీనివాస మూర్తి, డి ఎస్.వో.రఘురాంలు

-5లో

## మైనార్టీలకు ఉచిత ఏపీ టెట్ శిక్షణ

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** కడప జిల్లా మైనార్టీ అభ్యర్థులకు 'శ్రీ వెంకటసాయి కోచింగ్ సెంటర్' తరపున ఉచిత టెట్ కోచింగ్ ఇవ్వబడును. 45 రోజుల పాటు టెట్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఇది కేవలం 100 మందికి మాత్రమే పరిమితం. కావున వెంటనే 'శ్రీ వెంకటసాయి కోచింగ్ సెంటర్' ను సంప్రదించి మీ పేరుతో దరఖాస్తు చేసుకోగలరు. ఈ అవకాశాన్ని ఉమ్మడి కడప జిల్లాలోని మైనార్టీ అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోగలరని 'శ్రీ వెంకటసాయి కోచింగ్ సెంటర్' డైరెక్టర్ టి. దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత ఏపీ టెట్ శిక్షణకు దరఖాస్తు చేసుకొనే చివరి తేదీ 31-07-2024. ఉచిత ఏపీ టెట్ కోచింగ్ 01-08-2024 నుండి ప్రారంభమ వుతుందని డైరెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9346634795, 9014803964 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## 29న జరిగే ర్యాలీ, ధర్నాను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - జమ్మలమడుగు :** ఈనెల 29వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు కడపలోని అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ - ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రామోజీ ఇమ్మానుయేలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని కోరుతున్నా మన్నారు. గ్రామాలలో పౌరులకు ఉన్న హక్కులు, సామాజికంగా వి వక్షతకు గురవుతున్న దళితులకు ఉన్న చట్టాలపై ప్రజలందరికీ అవ గాహన కల్పించాలని అన్నారు. అనాది నుంచి దళితులు వివక్ష తో పాటు అభివృద్ధి, సంక్షేమం, విద్య,వైద్యం, ఉపాధి, భూమికి దూ రం గా ఉంటున్నారని ఇప్పటికైనా ఈ ప్రభుత్వమైనా దళితుల సమగ్ర అభి వృద్ధి కోసం తగిన నిధులు కేటాయించాలని కోరారు. సోమవారం కడపలో జరిగే ర్యాలీ మరియు ధర్నాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమావేశం

**విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం :** మండలంలో గురువారం మండల స్థాయి ఉమ్మడి వన రుల అభివృద్ధి సమితి సమావేశం ఉపాధి హామీ భవనం లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఫెడరేష న్ ఫర్ ఎకనాలజికల్ సెక్యూరిటీ కడప జిల్లా మేనేజర్ స్నేహష్, క్లస్టర్ కో-ఆర్డినేటర్ లావణ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ఉన్న ఉమ్మడి వనరులను గుర్తించి అభివృద్ధి చేసి రాబోవు తరానికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని, గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి ద్వారా సంబంధిత అధికారులకు చేరవేసి పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఎర్రంపల్లి రవి, కార్య దర్శిగా సోమిరెడ్డిపల్లి ఓబులేసు, సహాయ కార్యదర్శిగా జాల హృదయ్ నాథ్, ఉపాధ్యక్షులుగా నాగిపోగు పుల్లయ్య, కమిటీ సభ్యులుగా అశోక్, గురుబ్రహ్మం, శాంతయ్య, రామయ్య, జ్యోష్ణ, ప్రభు కుమార్, రవి తదితరులు ఎన్నుకున్నారు.

## ..ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

**(మొదటి పేజీ తరువాయి)** శివార్లు ఉన్న నేపథ్యంలో బహిరంగ మద్యపానం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన జిల్లా ఎస్.పి. సెలవు దినాల్లో ఎక్కువగా ప్రజలు సందర్శించే నగర వనం, పరిసర ప్రాంతాల్లో గస్తీ ముమ్మరంగా చేయాలని ఆదే శం.. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ ఆదేశం.చోరీలు జరగకుండా పోలీస్ గస్తీ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజూ కాలనీలను సందర్శిం చి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించిన జిల్లా ఎస్.పి.జిల్లా ఎస్.పి గారి వెంట ఎస్.బి ఇన్స్పెక్టర్ యు.వెంకటకుమార్, రిమ్స్ పి.ఎస్ సి.ఐ కె.రామచంద్ర, చిన్నచౌకు సి.ఐ నరసింహారెడ్డి, సి.కె దిన్నె సి.ఐ శంకర్ నాయక్, ఒంటిమిట్ట ఎస్.ఐ మధుసూదన్ రావు ఉన్నారు.

# సిడిపిఓని సస్పెండ్ చేయాలి: టీడీపీ

**విశాలాంధ్ర - జమ్మలమడుగు :** జమ్మలమడు గు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ రాజేశ్వరి దేవి అవినీతి, అక్రమాలకు పాల్పడుతోం దని వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని తెలుగు దేశం పార్టీ నాయి బ్రాహ్మణ సంఘం పార్లమెంట్ అధ్యక్షుడు గజ్జల గోవిందు డిమాండ్ చేశారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డిఓ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గజ్జల గోవిందు మాట్లాడుతూ అక్రమ పద్ధతిలో అంగన్వాడి సహాయకురాలను గత సంవత్సరం నవంబర్ లో వచ్చిన నోటిఫికేషన్ లో అవినీతి, అక్రమాలు, అవకతవకలు జరిగాయని అన్నారు.2023 సంవత్స రంలో నవంబర్లో 23 వ తేదీన వచ్చిన అంగన్వాడి సహాయకురాళ్లు,మినీ అంగన్వాడి సహాయకురాలు భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఈ నోటిఫికేషన్ ను అదునుగా ఉపయోగించుకుని జమ్మలమడుగు సిడిపిఓ రాజేశ్వరి దేవి జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు పలగాడి వీధి అంగన్వాడీ కేంద్రంలో ఏడవ వార్డు పరిధిలోని డాక్టర్ ఎం.ఎల్ నారాయణరెడ్డి వీధిలో నివాసం ఉన్న మహిళకు అంగన్వాడి సహాయకురాలుగా నియమిం చడం జరిగింది అని తెలిపారు.ఈ నియామకం సక్రమమైన పద్ధతిలో జరగలేదని, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిందని అని అన్నారు.15 -7-2024 తేదీన రెవెన్యూ డివిజనల్ అధికారికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదును పరిష్కరించకపోగా, తప్పుడు పద్ధతుల్లో అక్రమంగా, ప్రభుత్వ నిబంధనల కు వ్యతిరేకంగా, పర్యవేక్షకురాలు నివేదిక అనే పేరుతో తప్పుడు నివేదికను ఆర్డిఓ కు సమర్పిం చిందని చెప్పారు.ఇటువంటి అధికారిపై తక్షణం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. లేకపోతే ఇలాంటి అధికారి మరి కొంత మంది అర్హులైన నిరుద్యోగ యువతులను మోసం చేసి, అవినీతికి పాల్పడి, అక్రమ పద్ధతుల్లో అనర్హులకు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తక్షణం జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు విచారణ కమిటీ వేసి నిజాలు బయటికి తీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ప్రసాద్ పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి

**విశాలాంధ్ర- రామాపురం :** ప్రస్తుత సీజన్లో అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మండలం లోని హాసన పురం పంచాయతీ చీకటి వాండ్ల పల్లెలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జ్వరాలు ప్రబలి అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వారికి చికిత్సలు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత వర్షాకాలం సీజన్లో ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు ఉండాలని కాంచిన వేడి నీళ్లు వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి ఇల్లు తిరిగి మురికి కుంటల్లో బ్లీచింగ్ పౌడర్ శానిటైజర్ చల్లి స్థానిక ప్రాథమిక పాఠశాలలో కూడా అనారోగ్య పరిస్థితుల లో విద్యార్థులకు రక్త పరీక్షలు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధ్యాహ్న భోజనం సక్రమం గా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులకు వైద్యాధికారి సూచిం చారు. రాత్రిపూట ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాల ని ఆయన సూచించారు. గ్రామంలో సుమారు 40 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 10 మంది జ్వరాల పాడిన పడినట్లు ఆయన తెలి పారు. జ్వరం ఉన్నవారికి ఆరోగ్య పరీక్ష లు నిర్వహిం చి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## రక్తదానంలో మహిళలు పాల్గొనడం ఎంతో గొప్పవిషయం

### స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు నెహ్రూ యువ కేంద్రం

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** రక్తదానం పురుషులే కాకుండా మహిళలు కూడా చేసి ఇలాంటి రక్తదాన కార్యక్రమాలలోనూ మేము ఏమాత్రం తక్కువ కాదని నిరూపించడం ఎంతో గొప్ప విషయం అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన సోషల్ వెల్ఫేర్ డి. డి సరస్వతీ అన్నారు. కడప స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త వారోత్సవాల్లో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆమె మాట్లాడుతూ ఇప్పుడున్న రక్తం కొరతను తెలుసుకొని రక్త వారోత్సవాల్లో భాగంగా వివేకానంద ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నందు పుణ్యకార్యమైన రక్తదానా శిబిరం నిర్వహించడం అభినందనదాయకమని ప్రశంసావర్షం కురిపించారు. మరో అతిథిగా విచ్చేసిన వైవియూ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయాలంటే ఆరోగ్యకరంగా ఉండే 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు కలిగి 45 కేజీల బరువుతో 12 పాయింట్లు హిమోగ్లోబిన్ ఉన, యువ తీ యువకులు, పెద్దలు ఎవరైనా రక్తదానం చేస్తే ఎన్నో గొప్ప ఆరోగ్య లాభా లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగం గా కళాశాల కరస్పాండెం ట్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రక్తం యొక్క ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని సంవత్సరానికి రెండు, మూడు సార్లు మా కాలేజీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని మరియు రక్త వారోత్సవాలు అని ఒక మహత్తర కార్యాన్ని ముందుకు తీసుకెళుతున్న స్వచ్ఛంద సేవా సంస్థలపై హర్షం వ్యక్తం చేశారు. రక్త వారోత్సవాల్లో భాగంగా మహిళలు మాకేం అవసరం, మేము ఎక్కడ ఇవ్వగలం, మేమే ఇబ్బందులు పడు తుంటామని అనుకోకుండా ప్రాణదానం చేయడానికి ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని జె.బి.వి.ఎస్. ధి ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సంస్థ సభ్యులైన కాశి, సుస్మిత, హర్షిత, ఈశ్వరయ్య, రక్తదాతలు పాల్గొన్నారు.

## కౌలు రైతులను ప్రోత్సహించాలి

**విశాలాంధ్ర- రామాపురం:** భూమిలేని కౌలు రైతులు భూమి ఉన్న రైతుల నుంచి పంట సాగుకు పత్రం మరియు కార్డు తప్పనిసరిగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్ అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి వ్యవసాయ క్షేత్రంలో గురువారం రైతు సేవా కేంద్రం నందు పనిచేస్తున్న సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి భూమిని కౌవులకు తీసుకొని సాగుచేసుకునే రైతులు కార్డు పొంది ఉంటే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతాయి అన్నారు. పి ఎం కిసాన్ పథకానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి ఈ కేవైసీ పూర్తి చేయించాలన్నారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం పకృతి వ్యవసాయం సిబ్బందితో సమావేశం నిర్వహించి రైతులకు వ్యవసాయ సాగుపై తగు సూచనలు సలహాలు ఆయన ఇచ్చారు. సాగు రైతుల సంఖ్యను పెంచి పని తీరును మెరుగు పరచాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం పొలంలో ఆయన సందర్శించి లింగ కర్షక బుట్టలు. పసుపు పల్లెముల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని వై నాగమణి .రైతు సేవా కేంద్రాల సిబ్బంది. పకృతి వ్యవసాయ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వాల్మీకి యూత్ అధ్యక్షులు పరశురాంకు ఘనంగా సన్మానం

**విశాలాంధ్ర-గాలివీడు:** రాష్ట్ర వాల్మీకి యూత్ వింగ్ నూతన అధ్యక్షులుగా ఎంపికైన బండి వెంకట సాయి పరశురాంను అర్చన కళాశాల ప్రిన్సిపల్ మౌలాలి,రీడ్స్ సంస్థ అధ్యక్షులు శ్రీనువాసులు ఘనంగా సన్మానించారు. గురువారం ఆయన నివాసంలో కలసిన వీరిరువురు దుశ్శాలువ పూలమాలలతో ఆయన్ను సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని శిఖరాలని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే పెద్ద బాధ్యతలు స్వీకరించిన పరశురాం వాల్మీకి,బోయల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి హరి,పాల్గొన్నారు.

## పాఠశాలలకు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠరావు పేట తో పాటుగా గువ్వలచెరువు కల్వన చెరువు బండపల్లె కుమ్మరపల్లి దూదేకుల పల్లె రాచపల్లి చుట్లూరు సరస్వతి పల్లె తదితర గ్రామాలలో పారిశుద్ధ్య లోపం తీవ్రంగా ఉంది గ్రామాలలో మురికి నీటితో సహా చెత్తకుప్పలు వీధులలోని దర్శనమిస్తున్నాయి నీలకంఠాపేటలో జిల్లా పరిషత్ తెలుగు ఉర్దూ ఉన్నత పాఠశాల వెళ్లే విద్యార్థులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే వర్షాకాల సీజన్ అయినందున ఆ చెత్తకుప్పలపై వర్షపు నీరు నిలవడంతో ఇటు తరగతి గదులతో పాటు బయట పాదచారులు వెళ్లాలన్న దుర్గంధం వెలుజులుతుంది పగటి పూటనే మల సంచారం తీవ్రంగా ఉంది అంతేకాకుండా కుళాయిలకు వచ్చు మంచినీరు గ్రామాలలో నల్లాలకు మూసేయడానికి లేకపోవడంతో నీరు వీధులలో ప్రవహిం చి మరింత బురదమయంగా వీధులు తయారయ్యాయి అధికారులు ఈ సీజన్లో అరాకొర పనులు చేయడం వల్ల అవి ఆచతకు పళ్ళు పేరుకుపోవడంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వరిలో కాలి బాట తప్పనిసరి

### జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-చెన్నూరు : వరి నాటినప్పుడు అందులో తప్పనిసరిగా కాలి బాటలు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐతే నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆకస్మిక తనిఖీలో భాగంగా చెన్నూరు మండలాన్ని సందర్శించారు. అక్కడ వరి నాట్లు చూసి వరిలో కాలి బాటలు వాటి యొక్క ఉపయోగాలను తెలియజేయడం జరిగినది. జిల్లా అధికారి మాట్లాడుతూ వరి నాటిన తరువాత ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు వెడల్పు కాలిబాటలు తూర్పు పడమర దిశలో తీసుకోవడం వలన తక్కువ ఖర్చుతో 3 నుంచి 4 బస్తాలు దిగుబడి అదనంగా పెరుగుటకు అవకాశం ఉంటుందన్నారు. వాన కాలంలో గాలి తూర్పు పడమర దిశలో వీస్తుంది కనుక వరి పంటకు గాలి వెలుతురు బాగా సోకి వరి పంట బాగా దుబ్బు చేయడానికి ఉపయోగపడుతుంది అని తెలియజేసారు. అలాగే సుడిదోమ సోకకుండా మొక్క ఆరోగ్యవంతంగా పెరుగుతుంది మరియు రైతులు ఎరువులు వేయుటకు పురుగుమందులు పిచి కారికి చేయుటకు సులభతరంగా ఉంటుంది. మరియు ఎలుకల బెడదను కూడా తగ్గించుకోవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చరణ్ కుమార్ రెడ్డి, మరియు చెన్నూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-తొండూరు: రాజకీయ కక్ష సాధింపు చర్యలకు కఠినంగా వ్యవహరిస్తామని డీఎస్పీ వినోద్ కుమార్ హెచ్చరించారు. తొండూరు మండలం పత్రం పల్లె గ్రామంలో గురువారం ఆయన వర్గ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ శాంతియుత జీవనం సాగించాల న్నదే పోలీస్ యంత్రాంగం ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసుకోవడంలో పోటీ పడాలన్నారు. అంతేకానీ వర్గ వైషమ్యాలకు దిగకూడదు అన్నారు. ఫ్యాక్షన్ వల్ల గ్రామ ఆర్థిక అభివృద్ధి చిన్న భిన్నమవుతుందన్నారు. ఫ్యాక్షన్ ప్రభావం చిన్నారులపై పడుతుందని, దీనివల్ల వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే పెద్ద మనుషుల ద్వారా లేదా పోలీసుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. కావున పరస్పర విభేదాలు, కక్షలు కార్పణ్యాలను మానుకొని అభివృద్ధివైపు పయనించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐ బాల మద్దిలేటి, ఎస్ ఐ లక్ష్మీనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## వైవీయూ ప్రొఫెసర్ ఎంవీ శంకర్ కు ప్రతిష్ఠాత్మక బ్రెయిన్ పూల్ ఫెలోషిప్

విశాలాంధ్ర-కడప వైవీయూ : దక్షిణ కొరియా రీసెర్చ్ ఫౌండేషన్ 2024 సంవత్సరం అత్యుత్తమ విదేశీ పరిశోధకులకు అందించే బ్రెయిన్ పూల్ ఫెలోషిప్ వైవీయూ మెటీరియల్స్ సైన్స్ నానోటెక్నాల జీ ప్రొ.ఎం.వి.శంకర్ కు లభించింది. దక్షిణ కొరియాలోని ప్రపంచ ర్యాంకింగ్ సంస్థ కొంకుక్ యూనివర్శిటీలో పని చేయడానికి ఈయనను ఆహ్వా నించింది. ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 81 మంది సభ్యులలో ఆయన ఒకరు. వీసీ ప్రొ కె.కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ రఘునాథ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె కృష్ణా రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి మాట్లాడుతూ "అభివృద్ధి చెందుతున్న విశ్వవిద్యాల యం నుండి యువ అధ్యాపకులు ప్రపంచ ప్రతి ష్ఠాత్మక ఫెలోషిప్‌గా పొందడం ప్రశంసనీయమైన విజ యం అన్నారు. విశ్వవిద్యాలయం పరిశోధనలు చేయ డానికి అవసరమైన సమగ్ర సహాయాన్ని అందజేస్తుం దని హామీ ఇచ్చారు. రాబోయే సంవత్సరాల్లో వైవీ యూ నుంచి అనేక మంది అధ్యాపకులు అటువంటి ప్రపంచ ఫెలోషిప్‌ను అందుకుంటారని ఆశాభావం వ్యక్తంచేశారు.యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ శంకర్ పరిశోధన, అకడమిక్ ఆధారంతో పాటు అంతర్జాతీయ శాస్త్రీయ సమాజంలో అత్యుత్త మ ప్రభావవంతమైన శాస్త్రవేత్తలలో ఒకరిగా గుర్తిం పు పొందారు. అతను 2020, 2021, 2022, 2023 సంవత్సరాల్లో "మెటీరియల్స్ అండ్ ఎనర్జీ" రంగంలో ప్రపం చంలోని మొదటి ఇద్దరిలో అత్యంత ప్రభావవంతమైన శాస్త్రవేత్తలలో జాబితాలో ఈయన నిలిచారు. పరిశోధన పనికి గుర్తింపుగా వివిధ శాస్త్రీ య సంస్థల నుండి గ్రాంట్లు లభించా యి. 2022 సంవత్సరం యు.కె. (ఎఫ్ ఆర్ ఎస్ సి )లో ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ పురస్కారం అందు కున్నారు. స్కోపస్ ఇండెక్స్ జర్నల్స్‌లోని పరిశోధనా ప్రచురణ ఆధారంగా గత నాలుగేళ్ల లో ఈయన అద్భుతమైన పరిశోధన పత్రాలు రాశారు. ముఖ్యంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, కాలుష్య కారకాల క్షీణత, స్థిరమైన వాతావరణం పరిశోధనలలో ప్రతిష్ఠాత్మక మైన అవార్డులతో పాటు ఆచార్య శంకర్ కు ప్రత్యేక గుర్తింపును సంపాదించిపెట్టింది. ఆచార్య శంకర్ స్పందిస్తూ తమ శాఖ నుంచి అధ్యాపకులు, స్కాలర్ల సహకారానికి ప్రొఫెసర్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. శాఖ అధ్యాపకులు డాక్టర్ ఎం. మమత కుమారి, డాక్టర్ బి విజయ కుమార్ నాయుడు, డా రామ మనోహర్ రెడ్డి, డా.ఎస్ ఆదినారాయణ రెడ్డి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య కంకణాల గంగయ్య, సీఈ ఆచార్య ఎస్.ఈశ్వర రెడ్డి, ఆచార్య ఎ.జి.దాము, ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, సహ ఆచార్యులు డా. వెంకట్రామ్, డా.శ్రీధర్ బాబు, అకడమిక్ కన్సల్టెంటు డా.టి.సురేష్ బాబు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణం లోని చౌడేశ్వరి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండ పంలో ఈనెల 27, 28వ తేదీలలో రెండు రోజుల పాటు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సాదిక్ బాష పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉచిత వైద్య శిబిరాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాదిక్ బాష మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పురాతనమైన అగస్త్య మహర్శిల నుంచి సిద్ధింపబడిన వర్మకళ చికిత్స, టిబెటియన్ బిందు చికిత్స, ఆక్యుప్రెషర్, ఆక్యుపంచర్, ఫూట్ రిఫ్లెక్సాలజి, కొరియన్ ఆక్యుపంచర్ వంటి 21చికిత్స పద్ధతులలో ప్రసిద్ధిచెందిన బెంగు ళూరు, హైదరాబాద్ నుంచి వైద్యు లు ఈ చికిత్స శిబిరంలో పాల్గొం టారని తెలిపారు. ఈ చికిత్స శిబి రంలో తలనొప్పి, మైగ్రేన్, మోకాళ్ళ నొప్పి, నడుము నొప్పి, మెడనొప్పి, ఫ్రోజన్ షోల్డర్, సర్వైకల్ స్పాండి లోసిస్, స్లిప్ డిస్క్, కిడ్నీ స్టోన్స్, సైనసైటిస్, పక్షవాత ము, సయాటిక, ఆర్థరైటీస్, గ్యాస్టిక్, అసిడిటి, మల బద్ధకం, వెంట్రుకల సమ స్య, ఫైల్స్, చర్మవ్యాధులు వంటి వాటికి ఈ శిబిరంలో చికిత్సలు అందించబడ తాయన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రొద్దుటూరు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్రమ ణ్యం ఆచారి, మధుసూధన రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపులో చంద్రబాబుదే ఘనత

విశాలాంధ్ర- వేంపల్లి: కేంద్రప్రభు త్వం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో ముఖ్యమంత్రి చంద్ర బాబుకే ఆ ఘనత దక్కుతుందని టీడీపీ నేత డాక్టర్ డివి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి రూ. 15,000 కోట్లు, ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకి అధిక నిధులు కేటాయిం పు ,వైజాగ్-చెన్నై మరియు హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ లో గల కొప్పర్తి మరియు ఓర్వకల్ నోడులకు అధిక నిధు లు కేటాయింపు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రగతికి అనుభవజ్ఞుడైన పాలకుడు అవసరాన్ని గుర్తించి ప్రజలు అద్భుతమైన రీతిలో పట్టం కట్టి నందుకు ప్రతిఫలం నేడు ఏపీ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్లో లభిస్తున్న ప్రాధాన్యతే తార్కాణం అని ఆయన పేర్కొన్నారు.

## ఆగష్టు 5న జానపద ఉత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మన సంస్కృతి ఆధ్వర్యంలో ప్రపంచ జానపద కళా దినోత్స వం సంధర్బంగా ఆగష్టు 5వ తేదిన అగస్తేశ్వరాలయంలో జానపద ఉత్సవాలు జరపబోతున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డప్ప, అధ్యక్షులు రంగసాని సహదేవ నాయుడు, గౌరవ సలహాదారులు, జానపద కళల పరిశోధకులు డా.మూలె రామ మునిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ కార్యక్రమాన్ని అగస్తేశ్వరాలయం చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజిలు ప్రారంభిస్తారని తెలిపారు. జానపద కళల ప్రోత్సాహంలో భాగంగా జాన పద కళల ఉత్సవం భవిష్యత్తు కొరకు ఈ కార్యక్రమాలు రాష్ట్రమంతటా నిర్వహిస్తున్నట్లు అన్నారు. జానపద కళలపైన ఆసక్తి ఉన్న వారు ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొని జానపద గీతాలను అసభ్యకరమైనది కాకూడా ఉండే పాటలు పాడవచ్చన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొనే కళాకారులు కార్యదర్శి రెడ్డప్ప 96184 89171 అనే నంబర్లకు సంప్రదించవచ్చని అన్నారు.

## భూకబ్జాలపై జిల్లాల వారీగా న్యాయ విచారణ కమిషన్లు వేయాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంత జిల్లాలలో వైయస్సార్ పార్టీ ప్రభుత్వ హయాంలో 14,063 ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ వి భాగ పు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆరోపించారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు .వీలైనంత త్వరగా రాయలసీమ జిల్లాల్లోని భూకబ్జాకు గురైన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను ఆరు నెలల పరిమితి కాలం విధించి జిల్లాల వారీగా న్యాయ విచారణ కమిషన్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు. రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరు జిల్లాలో సుమారు 982 ఎకరాలు కబ్జాకు గురైనట్లు అధికారిక గణంకాల ద్వారా తెలుస్తోం దన్నారు. కడప జిల్లాలో సుమారు 3, 352 మంది 5, 796 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని విమర్శించారు. అలాగే కర్నూలు జిల్లాలో 856 మంది వ్యక్తుల కబంధహస్తాల్లో 1, 145 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు వివరిం చారు. అదేవిధంగాఅనంతపురం జిల్లాలో 3, 471 మంది భూ కబ్జాదారులు 5,554 ఎకరాలను దురాక్రమణ చేశారని ఆరోపించారు. అలాగే అన్నమయ్య జిల్లాలో 84 మంది భూ కబ్జాదారులు 103.15 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని దుయ్యబట్టారు. అలాగే 318 భూ బకాసురులు 483 ఎకరాల ప్రభుత్వ భూమిని నంద్యాల జిల్లాలో కబ్జా చేశారని ఆరోపించారు. ఈ విధంగా రాయల సీమ జిల్లాల్లో భూ బకాసురుల చేతుల్లో సుమా రు 13 వేల కోట్ల రూపాయల విలువైన 14, 063 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆరోపించారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లాల వారీగా న్యాయ విచారణ కమిషన్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అలసత్వం వీడి అన్యా క్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటుగా వాటికి సంబం ధించిన రెవెన్యూ రికార్డుల భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ ఆస్తులకు సంబంధించిన రికార్డులు కూడా ప్రభుత్వ కార్యాలయాలు, రెవెన్యూ శాఖలో భద్రంగా ఉన్నాయా లేవా అనే సందేహాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం రెవెన్యూ రికార్డుల భద్రత విషయంలో తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వెంటనే తెలియజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములు, ప్రజల ఆస్తులు, రెవెన్యూ రికార్డులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ పి. ఎం. రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు చిన్న కులయప్ప, రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరు శివశంకర్‌కు కాలజ్ఞాని చిత్రపటం బహుకరణ

విశాలాంధ్ర - పులివెందుల: జిల్లా కలెక్టరు లోతేటి శివ శంకర్‌కు గురువారం కడప కలెక్టరే ట్ కార్యాలయంలో బ్రహ్మపథం డాక్టర్ కృష్ణమా చార్యులు, పులివెందుల స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షు డు రాజులు కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటాన్ని బహుకరించారు. కడప జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను వారు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. చిత్రపటం తో పాటు పర్యావరణా నికి చిహ్నమైన మొక్కను కూడా వారు కలెక్టరుకు అందజేశారు. ఈ సందర్భంగా చాలా కాలంగా స్నేహిత అమృతహస్తం సేవాసమితి ఆధ్వర్యంలో అందిస్తున్న విశిష్ట సేవలరు కలెక్టరుకు రాజు వివరిం చారు. కోవిడ్ సేవలు, నేత్రదానం, రక్తదానం, పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటరు మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను కలెక్టరుకు విశదీకరించారు. భవిష్యత్‌లో ఏవైనా విపత్తులు సంబ వించిన నేపధ్యంలో తమ సేవా సమితి తరుపున మరిన్ని సేవలందించేందుకు కలెక్టరు నుంచి సలహాలు, సూచన లు తీసుకున్నామని రాజు ఈ సందర్భంగా వెల్లడించారు.

## అనాథ వృద్ధుడికి అంత్యక్రియలు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గుర్తు తెలియ ని వృద్ధుడు(55) మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బం ది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం సాయంత్రం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకా రంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మన్‌రావు, సీఈఓ మల్లికార్జున, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్, శ్రీకాంత్, సుమన్ బాబు, చెన్నయ్య, నూకల వెంకటేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయద లచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 9182 2 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## 28న ముగియనున్న జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: జనసేన 4వ విడత క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 18వ తేది నుంచి మొదలై 28వ తేదిన ముగుస్తుందని జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆసక్తి గల ప్రజలు ప్రమాద భీమాతో కూడిన క్రియాశీలక సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇది పార్టీ సభ్యత్వము మాత్రమే కాదని సభ్యత్వం బధ్రమైన భవితవ్యం, భరోసా అని అన్నారు. సభ్యత్వ నమోదు కావలసిన వారు జనసేన నాయకులు రామాజి ప్రసాద్- 92900 00527, జిలాన్ బాష-83096 50163, విజయ్‌కుమార్-63031 55699 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో రామాజి ప్రసాద్, జిలాన్ బాష, విజయ్ కుమార్, కెవి సుధీర్, విజయ్‌కుమార్, చౌసెన్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

# రహదారులకు మోక్షం !

### 78కి.మీ. దెబ్బతిన్న రోడ్లు- రూ.4కోట్లతో ప్రతిపాదనలు

### ఎమ్మెల్యే 'ఆది' చొరవతో పనులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో రోడ్లు భవనాల శాఖ ముద్దనూరు సబ్‌డివిజన్‌లో పలు ఆర్అండ్‌బి రహదారులకు మోక్షం లభించనుంది. స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారా యణరెడ్డి చొరవతో రూ.4కోట్ల మొత్తం నిధులతో పనులు చేపట్టనున్నారు. చిన్నదుద్యాల సత్రం నుండి ఆరవేటిపల్లె చిన్నదుద్యాలమీదుగా బడుగువారి పల్లె వరకు 3.10కి.మీ. మేర యుద్ధ ప్రాతిపది కన మరమ్మత్తు పనులకు రూ.15 లక్షలు అలాగే చిలమకూరు నుండి తిప్పాపురం మీదుగా పెనికలపాడు వరకు 6.10కి.మీ. మేర పనులకు రూ.26 లక్షలు చిలమకూరు నుండి వీరపు నాయునిపల్లె వరకు 6.80కి.మీ. మేర పనులకు రూ.20 లక్షలు అలాగే ఉప్పలూ రు నుండి ఆకుతోటపల్లె, చిన్నకత్తెర పల్లె మీదుగా జమ్మల మడుగు రోడ్డు వరకు 8.60 కి.మీ. మేర పనులకు రూ.20 లక్షలు రామాపురం, గండ్లూరు రోడ్డు నుండి నీలమల్లేశ్వర కోన వరకు 2.40కి.మీ. మేర రూ.10లక్షలు ఎస్.తిమ్మా పురం నుండి పొట్టిపాడు కాలువ మీదుగా ఎల్లనూరు వరకు 6కి.మీ.మేర పనులకు రూ.40లక్షలు రామాపురం, గండ్లూరు రోడ్డు నుండి ప్రొద్దుటూరు- యన మలచింతల మీదుగా దొంకుపల్లి- పొట్టిపాడు రోడ్డు 3.80 కి.మీ. పనులకు రూ.20 లక్షలు వెంకటా పురం నుండి బురుజుపల్లె మీదుగా బ్రాహ్మ ణపల్లె వరకు 3కి.మీ.లకు రూ.20 లక్షలు తాడిపత్రి- ఎల్లనూరు నుండి కొత్తపల్లె వయా చవ్వ నాగాయపల్లె రోడ్డు వరకు 3.80కి.మీ.కు రూ.10లక్షలు అలాగే కొత్తపల్లె నుండి కొసినాపల్లె వరకు 3కి.మీ.లకు రూ.40 లక్షలు కొత్తపల్లె- కొసినాయపల్లె నుండి ఉస్కికాయపల్లె వరకు 2.40కి.మీ. పనులకు రూ.40లక్షలు దొడియం నుండి బొందలదిన్నె జిల్లా సరిహద్దు వరకు వయా ఆచ్వేప ల్లి, నక్కలవారిపల్లె, దొబ్బుడుపల్లె, కొత్తపల్లి, సంకేపల్లి వరకు 4.80కి.మీ. మేర పనులకు రూ.35లక్షలు కోడూరు- బలపనికోన రోడ్డు మీదుగా ఎర్రగుడి వరకు 2.80 కి.మీ.లకు రూ.20లక్షలు అలాగే రామచంద్రా యపల్లె నుండి ఉరిచింతల, బోగాలకట్ట, బొగ్గుపల్లి, రాగికుంట రోడ్డు పనులకు సంబంధించి 10కి.మీ. మేర యుద్ధ ప్రాతి పదికన మరమ్మత్తు పనులకు రూ.40లక్షలు అవసరమని రోడ్లు భవనాల శాఖ సాంకేతిక నిపుణులు ప్రతిపాదనలు పంపారు. త్వరలోనే వీటికి పరిపాలనామోదం లభించనుంది. 78కి.మీ. మేర రోడ్లు దెబ్బతిన్నాయని గుర్తించిన అధికారులు ఆ మేరకు మరమ్మత్తు పనులు చేపట్టాలని నిర్ణయించారు.

## కార్గిల్ విజయోత్సవ దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, ఆధ్వర్యంలో కడప పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కాకడాల తో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి, సింగారెడ్డి రామ చంద్రారెడ్డి,బీరం విద్యా సంస్థ చైర్మన్ బీజేపీ నాయకులు బీరం సుబ్బారెడ్డి, బీజేపీ నాయకులు బాల కృష్ణ యాదవ్ లు పాల్గొన్నారు. అనంతరం వారు కార్గిల్ యుద్ధంలో మరణించిన వీర జవానులు మృతికి అంజలి ఘటిస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వ హించడం జరిగింది. అంబేద్కర్ సర్కిల్ నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు గురువారం ర్యాలి నిర్వ హించారు. కార్గిల్ యుద్ధం లో విజ యం సాధించి 25 సంవత్సరాల గడిచిన సంద ర్భంగా ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థులతో ర్యాలీ అమరులైన జవానులకు నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీలో .ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బత్తల పవన్ కుమార్,వెంకట సుబ్బారెడ్డి, అమర్ బీజేపీ నాయుకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరి జీవితానికి వెలుగు

విశాలాంధ్ర-వేంపల్లి: రక్తదానం మరొకరి జీవితానికి వెలుగును ఇస్తుందని ఎంపిడిఓ సంపతి దివిజా అన్నారు. రక్తదాన వారోత్సవాల్లో భాగంగా గురువారం నెహ్రూ యువ కేంద్ర సహకారంతో గంగా రూరల్ ఎన్విరాన్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణం లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 35 మంది విద్యార్థులు, పాలిటెక్నిక్ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సంపతి దివిజా మాట్లాడుతూ రక్తదానం చేయండి-ప్రాణదాతలు అవ్వండి అని ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, వైద్యులు పలు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు చేయడం సంతోషకర మని చెప్పారు. 3 నెలలకు ఒక రక్తదానం చేయడం వల్ల ఆరో గ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొ కరికి ప్రాణదానం చేసినవారవుతారని చెప్పారు. రక్తం గ్రూపులు వేరైనా రంగు మాత్రం ఒక్కటేనని చెప్పారు. మని షి దినచర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరం అన్నారు. అనంతరం గంగా రూరల్ ఎన్విరా న్మెంట్ సొసైటీ అధ్య క్షుడు శివ కృష్ణా మాట్లా డుతూ 18 ఏళ్లు నిండిన యువతి, యువకులతో పాటు ప్రతి ఒక్కరూ రక్తదా నం చేసేం దుకు ముందుకు వచ్చి రక్త దానం చేయాలని కోరారు. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని చెప్పా రు. రక్త దాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపడ వచ్చు అన్నారు. సకాలంలో రక్తం అందక చనిపోతున్నవారు చాల మంది ఉన్నట్లు చెప్పారు. దేశంలో ప్రతి రెండు సెకం డ్లకు ఒకరికి రక్తం అవసరం అవుతుందని తెలిపారు. అనం తరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ సాదిక్ భాష, మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్, రెడ్ క్రాస్ స్పెషల్ అఫీసర్ శివశంకర్, ఎన్ వికె వాలంటీర్లు సుబ్బయ్య, కృష్ణ తేజ, స్నేహిత అమృత హస్తం చైర్మన్ రాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హేమంత్ కుమార్ రెడ్డి, సిబ్బంది లావణ్య, చిన్నగురప్పా, ఉపాధ్యాయ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలు నిర్మించాలి

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల మండల కేంద్రమైన కొండాపురం గ్రామం ముంపునకు గురై నది. దీనితో మండల కేంద్రంలోని తహసీ ల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి అధికారి కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ఆర్అండ్‌బీ బంగ్లా, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, పశువుల ఆసుపత్రి, గ్రంధా లయం, పోలీస్‌స్టేషన్, పోలీస్ క్వాటర్స్, మండల విద్యాశాఖ కార్యాలయం, జూని యర్ కాలేజ్ వంటి ప్రభుత్వ కార్యాల యంలు అన్ని ముంపునకు గురయ్యాయి. ముంపునకు గురై సుమారు 8సంవత్సరాలు కావస్తున్న నేటికి వాటికి భవణాలు నిర్మాణం చేపట్టలేదు. కొన్ని కార్యాలయాలు తాత్కాలిక భవణాల్లో కొనసాగుతున్నాయి. మరికొన్ని పాత వాటిలోనే అరకొర వసతులతో కొనసాగుతున్నాయి. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాం లో భవణాల నిర్మాణం కోసం టెండర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికి ఒక్క కాంట్రాక్టర్ కూడ పనులు చేపట్టడానికి ముందుకు రాలేదు. గతంలో కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు అందజేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనితో పనులు చేయడానికి ఎవరూ ఆసక్తి కనబరచలేదని పలువురు పేర్కొన్నారు. ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడంతో ఆయన అభివృద్ధే ధ్యేయంగా పాలన ఉంటుందని కావున తొందర్లోనే ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు ప్రారంభం కావచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సివిల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చర్

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 3ఎస్ ప్రిఫ్యాబ్ బిల్డింగ్ సిస్టమ్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ గెస్ట్ లెక్చర్ కు వక్తగా జె. క్రాంతి కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సిపిడబ్ల్యుడీ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఐటీ తాడేపల్లె గూడెం కళాశాల కన్ స్ట్రక్షన్ ను 3ఎస్ ప్రిఫ్యాబ్ బిల్డింగ్ సిస్టమ్ ను ఉపయోగించి ఎలా నిర్మించారో వివరంగా పేపర్ ప్రెజెంటేషన్, వీడియో ద్వారా తెలియజేశారు. అలాగే ఈఎస్ఈ, గేట్ వంటి పరీక్షల్లో మంచి ర్యాంక్ ఎలా సాధించుకోవాలో వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు నూతన కట్టడాల పద్ధతులను తెలుసుకో వాలని కోరారు. అలాగే క్రాంతి కుమార్ రెడ్డి వలే కష్టపడి చదివి ఇంజనీరింగ్ సర్వీసెస్ లో మంచి ర్యాంక్ తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి నరేష్ కుమార్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ బి రఘునాథరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్సు సెల్టర్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయండి

## పన్నుల వసూలుపై ప్రజల ఆగ్రహం

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరు గ్రామంలో పంచాయతీ అధికారులకు పన్నుల వసూలు పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనులు చేయడంలో లేదని గ్రామంలోని జాతీయ రహదారిపై బస్సు షెల్టర్లు నిర్మించరా, అవసరమున్న చోట డ్రైనేజీలు ఏర్పాటు చేయరా అంటూ గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఓటిఎఫ్ పై గురువారం నిర్వహించిన గ్రామసభ వాడి వేడిగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఈ ఓ పి ఆర్ డి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవడంతోపాటు వినియోగించు కోవాలని తెలి పారు. బహిరంగ ప్రదేశాలలో మలవి సర్జన చేయడం వల్ల అనేక రకమైన వ్యాధులు వ్యాపించే అవకాశాలు న్నాయన్నారు. అలాగే తమ ఇంటితోపాటు చుట్టూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకో వాలని ఆయన సూచించారు. తమ ఇళ్లలో , దుకాణాల లోని చెత్తా చెగారంతోపాటు వ్యర్థ పదార్థాలను రోడ్లపై వేయకుండా బుట్టలో వేసుకున్నట్లయితే గ్రామపంచా యతీ సిబ్బంది ట్రాక్టర్ ద్వారా తరలించడం జరుగుతుం దన్నారు. ప్రతి ఇంటికి నీతి కులాయి ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయ న తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి గ్రామ అభి వృద్ధికి సహక రించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం గ్రామ సభకు వచ్చిన చెన్నూరుకు చెందిన సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కనీస వసతులు కల్పించ కుండా పన్నులు రాబట్టడంపై అధికారులపై ఆగ్రహం చేశారు. గ్రామం లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపో వడంతో వర్షం వస్తే ఇబ్బందులు కలుగుతున్నాయని పన్నులు వసూల పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనులపై, వసతులు చూపిం చడం పై లేదని అధికారులను పలువురు సభ్యులు నిలదీశారు. వార్డు సభ్యులు సభ దృష్టికి గ్రామంలోని అనేక సమస్యలను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్యాణ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్, వీఆర్వో శ్రీనివాసు లు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఏపీఎం గంగాధర్, ఓబుల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి సేవలో ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గం పెనగలూరు మండ లంలోని ఓబిలి గ్రామపం చాయతీ ప్రజల ఆహ్వానం మేరకు గురువారం తెలు గుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి ఓబిలి కి వెళ్లి ప్రజలు సుభిక్షంగా ఉండాలని భక్తిశ్రద్ధలతో శ్రీ గంగమ్మతల్లి కి, రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.స్థానికులు ముక్కా వరలక్ష్మి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగ మాల మల్లిఖార్జున రెడ్డి, సాలవ రమణరాజు స్థానిక కూటమి నాయకులు తదితరులు గంగమ్మతల్లి, రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు.

## బీజామృతం తయారీపై అవగాహన

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: ప్రకృతి వ్యవసా యంలో భాగంగా విత్తన శుద్ధి చేయు టకు బీజామృతం తయారీ పై గ్రామ సమాఖ్య సభ్యులకు రైతులకు గురువారం సంబేపల్లి వెలుగు కార్యాల యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా వెలుగు ఏపిఎం సంజీవరాజు మాట్లాడుతూ బీజామృతం ద్వారా శుద్ధి చేసిన విత్తనాలు భూమి నుండి వ్యాపించే అన్ని రకాల తెగుళ్లను నివారిస్తాయన్నారు. దీనిద్వారా మొలక శాతం గణనీయంగా పెరుగుతుందన్నారు. బీజామృతం తయారీకి 20 లీటర్ల నీరు ,ఐదు కేజీల ఆవు పేడ, ఐదు లీటర్ల ఆవు మూత్రం, సున్నం 50 గ్రాములు, గుంపెడు పుట్ట మట్టి అవసరమని తెలిపారు. వీటన్నిటిని మిశ్రమం చేయడం ద్వారా 12 గంటలలో బీజామృతం తయారవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు వివో సభ్యులు శ్రీదేవి, నారాయణ, లక్ష్మి ,శివయ్య, హరి ప్రసాద్, బాబు మోహన్, వెంకటేశ్వర్లు ఐ సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

### ..జిల్లాను టాప్5లో నిలపాలి

(మొదటి పేజీ తరువాయి) సహకరించాలన్నారు. అనం తరం జిల్లా కలెక్టర్.. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబం ధించి.. మండల స్థాయిలో స్థితిగతులను ఆయా అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఏపీఎంఐపీ పీడి రవీంద్రారెడ్డి, డిసిఓ సుభాషిణి, హార్టికల్చర్, సిరి కల్చర్, పశు సంవర్ధక శాఖ, ఫిషరీస్, మార్కెటింగ్, పరిశ్రమలు వివిధ ప్రాధాన్యత రంగాలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ..వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా మాట్లాడుతూ... భూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మదనపల్లె డివిజన్ లో భూ సమస్యల అధికం గా ఉన్నాయని అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పెట్టాల న్నారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియాకి తెలియజేశారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరిం చాలని ఆయన సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

### ..అవగాహన కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి) సైబర్ నేరాల కు సంబంధించిన కేసుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈ.డి) కి సిఫారసు చేసిన సైబర్ నేరాల గురించి ఆరా తీశారు. సి.ఈ.ఐ.ఆర్ (సెంట్రల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ఇప్పటివరకు ఎన్ని రికవరీ అయ్యాయో అడిగి తెలుసుకున్నారు. విధినిర్వహణలో ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ యు.వెంకటకుమార్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ లు శ్రీధర్ నాయుడు, పాల్గొన్నారు.

# సంతానలేమి దంపతులకు ఆశాజ్యోతి 'ఐవిఎఫ్'

విశాలాంధ్ర-కడప రూరల్ : సంతానలేమి తో బాధపడుతున్న దంపతులకు ఐవీఎఫ్ ప్రక్రియ ఒక ఆశాజ్యోతి అని ప్రముఖ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వై.ప్రమోదరెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో కేక్ కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 25 వ తేదీన వరల్డ్ ఐవిఎఫ్ డే లేక వరల్డ్ ఎంబ్రి యాలజిస్ట్ డే ను నిర్వహించుకోవడం జరుగుతుం దన్నారు. 1978 వ సంవత్సరం జూలై 25 వ తేదీన లూయిస్ జాయ్ బ్రౌన్ ఐవిఎఫ్ పద్ధతి ద్వారా జన్మించిన మొదటి బిడ్డ అని చెప్పారు. అప్పటినుంచి ఐవిఎఫ్ విధానం ద్వారా ఎంతోమంది సంతానాన్ని పొందారని తెలిపారు. ఏటా ఈ దినోత్సవాన ఐవిఎఫ్ ప్రాముఖ్యత ను గురించి ప్రజలు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరిక రాలు అందుబాటులో ఉన్నా యని, అత్యాధునిక విధానా లను మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో అవలంభిస్తున్నామని తెలిపారు.క్లినిక్ ప్రారంభించి 3 సంవత్సరాలు అవుతుం దన్నారు. ఇప్పటివరకు 70 కి పైగా ఆరోగ్యకరమైన శిశువులు జన్మించారన్నారు. తమ హాస్పిటల్లో అత్యాధు నిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన ఎంబ్రియాల జిస్టులు, ఆండ్రాలజిస్టులు అందుబాటులో ఉన్నారన్నా రు. అనుభవజ్ఞులైన నర్సు లు ప్రత్యేకంగా నర్సింగ్ కేర్ ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలు సుదూర ప్రాం తాలకు వెళ్లకుండా మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో తమ మాతృత్వ కలను నెరవేర్చుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ వైద్యులు డాక్టర్ ముబీన్, మేనేజర్ వనజా రెడ్డి, సిబ్బంది మధు, పాల్గొన్నారు.

# అది కబ్జా చేసిన భూమి కాదు - డబ్బు పెట్టి కొన్న పట్టా భూమి

## - ప్రముఖ వ్యాపార వేత్త బేపారి మహమ్మద్ ఖాన్ వెల్లడి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణంలోని బీజలిగుట్ట సమీపంలో ఉన్న బూమ్ బూమ్ వరల్డ్ చిల్డ్రన్స్ పార్క్ ఉన్న స్థలాన్ని వివాద స్థలంగా చిత్రీకరించి వేధించడం కోసమే గౌస్ సాబ్ వారసులు ఇనాముల్లా అతని అనుచరులు కలిసి హత్య కేసులో ముద్దాయి అయిన పులివెందులకు చెందిన దస్తగిరిని రాయచోటికి రప్పించి భయానకవాతావరణం సృష్టిస్తు న్నారని ప్రముఖ వ్యాపార వేత్త బేపారి మహమ్మద్ ఖాన్ తెలిపారు. బుధవారం ఆయన రాయచోటిలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సర్వే నెంబరు 804 స్థలానికి సంబంధించి 1946 యాఖుబ్ సాబ్ కోర్టు కేళ్లడం జరిగిందని, సుదీర్ఘ విచారణ జరిపిన హైకోర్టు అందరి డ్యాక్యుమేంట్లు తీసుకు రావాలని టాంటాం వేసి అనంతరం సబ్ డివిజన్ చేయించి 1968లో షుకూర్ మీయా వారసత్వానికి చెందిన వారు అమ్మకం మహబూబ్ సాబ్ కుమారుడు రియాజుల్లాకు హైదరాబాద్ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. గౌస్ సాబ్ వారసత్వం కింద సలావుద్దీన్ నకిలీ పాస్ బుక్కులు సృష్టించారని, వాటిని సైతం 1991 కడప ఆర్డీవో నకిలీ అని ధ్రువీకరిస్తూ షుకూర్ మీయా వారసుల ఆస్తి అని ధ్రువీకరిస్తూ ఉత్తర్వులిచ్చా రన్నారు. అంతేకాక 1998లో సైతం కడప జాయింట్ కలెక్టర్ సైతం షుకూర్ మీయా వారసులదే అని నిర్ధారిస్తు ఉత్తర్వులిచ్చారన్నారు. 2005 రాయచోటి తహసీల్దార్ సైతం ఆస్తి ధృవీకరించారన్నారు. రెవిన్యూ రికార్డులలో ఆర్ఎస్ఆర్ షుకూర్ మీయా, ఆర్ఎచ్ పేజీల షుకూర్ మీయా మనవడు ఖాదర్ బాషా పేరిట రికార్డులు ఉన్నాయన్నారు. ఇక్కడ ఏక్కడ గానీ ఆన్లైన్ లో కానీ, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ గౌస్ సాబ్ వారసులకు లేదని తెల్లకాగితం సమాచారం ప్రింట్ తీసుకొచ్చి చూపించినంత మాత్రాన అది డాక్యుమెంట్ అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. వారు చూపుతున్న డాక్యుమెంట్ ప్రభుత్వానికి సంబంధించిన స్టాంప్ పేపర్ అధికారుల సీల్స్ కూడా లేవని కేవలం వివాదాస్పద స్థలంగా చిత్రీకరించి బ్లాక్ మెయిల్ చేయడానికే తమపై బురదజల్లుతున్నారని ఆయన ఆరోపించారు. షుకూర్ మీయా ఆస్తి తన వారసులకు వస్తుంది కానీ ఆయన సోదరుల వారసులకు ఏలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. వీరిపై త్వరలో ఎస్పి ఫిర్యాదు చేస్తామన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ త్యాగాలకు ఘన నివాళులు

విశాలాంధ్ర - సుండుపల్లె : కార్గిల్ విజయ దివస్ సందర్భంగా గురువారం రాత్రి 7 గంటలకు గురువారం రాత్రి ఏడు గంటల కు) చుండుపల్లి నాలుగు రోడ్ల కూడలి నందు నివాళులు అర్పించడం జరుగుతుంది. కొవ్వొత్తులు లేక సెల్ టార్చు ల వెలుతురు లో నివాళులు అర్పంచడం జరుగుతుంది. చుండుపల్లి మండల ఎన్డీఏ కూటమి బిజెపి, టిడిపి మరియు జనసేన నాయకులు కు కార్యకర్తలు మండల ప్రజలు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశ రక్షణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన సైనికుల ధైర్యాన్ని గౌరవిస్తుం ది మరియు భారత సాయుధ దళాల సం కల్పం మరియు బలాన్ని జరుపుకుంటుంది. కార్గిల్ విజయ్ దివస్ వారి త్యాగాలకు నివాళి గా. మరియు దేశం యొక్క సార్వభౌమత్వాన్ని మరియు సమగ్రతను రక్షించడంలో దేశం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ఈ కార్యక్ర మంలో బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్, సబ్బరాజు, మండల అధ్యక్షు లు నాగరాజ, సత్యం నాయుడు, మునయ్య. సుబ్బరాజు టిడిపి మండల ఉపా ధ్యక్షులు యర్రంరెడ్డి, నాగరాజ,వెంకట రమ ణ నాయుడు నాగ మునయ్య పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే ఫసల్ బీమా అమలు చేయాలి

విశాలాంధ్ర - వేంపల్లి: రాష్ట్రంలో రైతుల పంటలకు ప్రధానమంత్రి పసల్ భీమా పాత పద్ధతిలో అమలు చేయాలని కడప జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తుకూరు మస్తాన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా అయన రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయితే రైతులకు పాత పద్ధతిలో ప్రధానమంత్రి ఫసల్ భీమా. ఇనూ రెన్స్ ఏర్పాటు చేస్తామని. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో తెలిపారన్నారు.. గతంలో రైతులు బ్యాంకులో రెన్యువల్ చేసుకున్న వారికి ప్రధానమంత్రి ఫసల్ బీమా కింద ప్రీమియం చెల్లించేవారు. జులై 31వ తేదీ వరకు ఆఖరి తేది ఉండేద న్నారు. గతంలో ఆగస్టు 15వ తేదీ లోగా వర్షం రాక పోయి పంటలు పెట్ట లేకపోతే ప్రధానమంత్రి పసల్ బీమా కింద 8250/- చొప్పున.మంజారు అవుతుందన్నారు.. జులై నెల ఆఖరు అవు తుంది. మంత్రి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అందు రూ కలిసి ముఖ్యమం త్రిని, వ్యవసాయశాఖ మంత్రి కలి సి. పాత పద్ధతి రైతులకు పసల్ భీమా ప్రీమి యం చెల్లించే విధంగా అమలు చేయాలని రైతుల తరుపున కోరుతున్నట్లు తెలిపారు.

### ..రేషన్ బియ్యం స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి) లక్కిరెడ్డిపల్లి బియ్యం గౌడన్ వద్దకు చేరుకుని పట్టు బడిన బియ్యం బస్తాలను పరిశీలించి రేషన్ బియ్యం ను స్థానిక గౌడాన్ ఇంచార్జి మల్లి కార్జున్ కు అప్పగించినట్లు రాయచోటి ఎన్ఫో ర్స్మెం ట్ తాసిల్దార్ కృపావతి తెలియ జేశారు. పొరుగు రాష్ట్రం కు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం సంబంధించిన బద్వేల్ కు చెందిన రైస్ మిల్లర్ ల పై కేసు నమోదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## అసలైన దోషులు తప్పించుకోవడానికే ఉద్యోగులపై వేటు

**సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ**

**విశాలాంధ్ర-మదనపల్లె:** అసలైన దోషులు తప్పించుకోవడానికే ఉద్యోగులపై వేటు వేస్తున్నారని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యా లయంలో జరిగిన రెవెన్యూ ఫైల్ దగ్ధం కేసులో అసలైన నిందితులను దోషులను పట్టు కోవాల్సింది పోయి పోలీసు ఉద్యోగి స్థానిక వన్ టౌన్ సిఐ వలిని ఇద్దరు కానిస్టేబు ల్స్‌ని విఆర్‌కి పంపించడం అన్యాయం అన్నారు. ఈ సంఘటనకు సంబంధంలేని వారిపైన చర్యలు తీసుకోవడం వల్ల అసలైన దోషులు తప్పించుకుంటారని భావిస్తున్నామని, అసలైన దోషాలను పట్టుకోవడానికి ఈ చర్యలు ఉపయోగపడదన్నారు. అంతేకాకుండా పోలీసు వ్యవస్థలో మనోధైర్యం కోల్పోతారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా వలి పైన ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సాధారణ విధులు నిర్వహించేటట్లు తగు చర్యలు చేపట్టాలని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తిరుమల, ముబారక్,పాల్గొన్నారు.

## మిట్స్‌లో కృత్రిమ మేధస్సు పాత్రపై వర్క్‌షాప్

**విశాలాంధ్ర-మదనపల్లె:** అంగళ్లు సమీపం లోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు సంయుక్తముగా మొబిలిటీ, స్మార్ట్ సిటీలలో కృత్రిమ మేధస్సు పాత్రపై వర్క్షాప్‌ను కళాశాల లోని సివిల్ ఇంజనీరింగ్ వారు మూడు రోజుల పాటు కలశాలలోని, ఇతర కళాశాలకు చెందిన విద్యార్థులకు, అధ్యాపకులకు వర్క్షాప్ ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.వి.ఆర్ రవిశంకర్, సివిల్ ప్రొఫసర్, నేషనల్ ఇన్నిట్యూట్ అఫ్ టెక్నాలజీ, వరంగల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్మార్ట్ సిటీలలో మొబిలిటీ అనేది ప్రపంచవ్యాప్తంగా పట్టణ ప్రకృతి దృశ్యాలను పునర్నిర్మించే కీలకమైన అంశం అని, వేగవంతమైన పట్టణీకరణతో వచ్చే ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం, అసమర్థరవాణా వ్యవస్థలకు సంబంధించిన సవాళ్లను ఎదుర్కొం టున్నాయన్నారు. సామర్థ్యాన్ని, స్థితి స్థాపకతను మెరుగుపరుస్తాయని, స్మార్ట్ మొబిలిటీ ఇనిషియేటివ్లు ఇన్ క్లూసివిటీ, యాక్సెస్బిలిటీకి ప్రాధాన్యత ఇస్తాయి. రవాణా పరిష్కారాలు వికలాంగులు, అట్టడుగు వర్గాలతో సహా అన్ని వర్గాల ప్రజల అవసరాలను తీర్చగలవని అన్నారు. ఈ కార్యక్రమం లో విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్, కో ఆర్డినేటర్స్ డాక్టర్ సుదీర్ కుమార్, అనిత పాల్గొన్నారు.

## ఐటీడీపి కార్యకర్తకు అండగా ఉంటా .. ఐటీ మంత్రి నారా లోకేష్

**విశాలాంధ్ర-రామసముద్రం :** ఐటీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఐటీ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు కాశి శ్రీరామ్ వాల్మీకి మదనపల్లి ఐటీడీపి రామసముద్రం ఐటీడిపి అశోక్ కుమార్ గురువారం తెలిపారు. బుధవారం అమరావతిలో లోకేశ్‌ను కలిసి తమ సమస్యలను వివరించినట్లు తెలిపారు. టీడీపీ ప్రతి పత్యక్షంలో ఉన్నప్పుడు పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియాలో, నియోజకవర్గంలో పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపామని ఐటిడిపి కార్యకర్తల సేవలను గుర్తించాలని కోరామన్నారు. దీనిపై నారా లోకేష్ స్పందిస్తూ ఈరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా, ఐటిడిపి కృషి అభినందనీయమన్నారు. వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పినట్లు తెలిపారు.

## క్షేత్ర స్థాయిలో ఎంఆర్‌పిఎస్ సంస్థగతా నిర్మాణాన్ని పూర్తి చేయండి

**విశాలాంధ్ర- పీలేరు:** అభినవ అంబేద్కర్ మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, అనుబంధ సంఘాల విస్తృత స్థాయి జిల్లా సమావేశం ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గండికోట వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో పీలేరు టిటిడి కళ్యాణమండపంలో గురువారం జరిగింది..ఈ సమావేశానికి ఎం ఆర్ పి ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర మాదిగ అధ్యక్షత వహించగా ఎం.ఎస్.పి జాతీయ నాయకులు వెలగచర్ల శివయ్య మాదిగ, ఎం ఆర్ పి ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగ,విశిష్ట అతిథులుగా దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ (చిన్నా ) పాల్గొన్నారు. ఈ సందర్భంగావెలగచర్ల శివయ్య మాదిగ,దుద్దు రామకృష్ణ మాదిగలు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ లక్ష్య సాధనకై మంద కృష్ణ మాదిగ గత 30 ఏళ్లుగాఅలుపెరుగని పోరాటం చేస్తున్నారని, అతి త్వరలోనే మాదిగ, మాదిగ ఉపాకులాల ప్రజలు పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.అనుబంధ సంఘాల క్షేత్ర స్థాయి నిర్మాణం వ్యవస్థాగత నిర్మాణం చదువుకున్న యువత తో వెంటనే పూర్తి చేయాలన్నారు.జెండా ఆవిష్కరణలు జిల్లాలో జరుపుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు మదనపల్లి పెంచలయ్య, ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు,ముల్లంగి గురవయ్య, దొడ్డి సురేష్, ముదివేడు శ్రీనివాసులు, ముస్టూరి విశ్వనాథ, నాగేశ్వరరావు,గంగాధర,కొండప్ప, హుస్సే నయ్య, హరినాథబాబు,చరణ్,నరసింహులు, గండికోట రెడ్డి కుమార్, రాజేష్, వంశి, రాజశేఖర్, రమణ, శివయ్య, సుబ్బయ్య, రవి, నరసింహులు, బాలాజీ,శివ, సుబ్బయ్య, సి వి రమణ, తిరుపతయ్య, సురేష్ బాబు, రామచంద్ర, సీన, శ్రీరాములు, మేస్త్రి రమణ, పట్టుగూళ్ల రమణ, నరసింహులు, వెంకటప్ప, చిత్తూరు ఎం ఈ ఎఫ్ నాయకులు రమేష్, మండల ఇంచార్జ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం : ఏపీ మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షుడు బి.తులసేంద్ర

**విశాలాంధ్ర-మదనపల్లె:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బి. తులసేంద్ర , ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ళ సుబ్బారాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హార్సిలీ హిల్స్‌లో రెండవ రోజు గురువారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది.ఈ సందర్భంగా తులసేంద్ర, సుబ్బారాయుడు మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం, గెస్ట్, కాంటింజెంట్ తదితర క్యాడర్ల ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఎంటీ ఎస్, డైరెక్ట్ పేమెంట్, రెగ్యులరైజేషన్, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయా లని కోరారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. ఆప్కాస్, ఆపై శాఖలు, వివిధ సంస్థల్లోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటీఎస్ అమలు చేయాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వారి కుటుంబ సభ్యుల్లో అర్హులకు పథ కాలు వర్తింపజేయాలన్నారు.రెగ్యుల రైజేషన్లోగా అందరికీ.. రెగ్యులర్ ఉద్యోగు లతో సమానంగా గ్రాస్ శాలరీని చెల్లించాలన్నారు. ప్రతి నెల మొదటి వారంలో జీతాలు ఇవ్వాలని, వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లోకంటింజెంట్, పార్ట్‌ం కాంటింజెంట్, డైలీ వేజ్ తదితర ఉద్యోగులందరికీ ఎంటీఎస్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బరాయుడు , రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్ గౌడ్, రామచంద్రయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, కార్యనిర్వహక అధ్యక్షుడు రామారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు నేలపాటి శ్రీనివాసులు, సురేష్ కుమార్ ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సలీం భాష తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనాలను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-మదనపల్లె :** వ్యవసాయం కార్పొరేట్ల పరం కాకుండా వ్యవసాయంలో రైతన్నను నిలపాలని,శక్తివంతమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలనే సంకల్పంతో, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29,30,31 తేదీలలో మదనపల్లెలో జరుగుతున్న రాష్ట్రస్థాయి"రైతు సమ్మేళనాలను" జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణప్ప పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక పీటీయం రోడ్డు నందు,రైతు సమ్మేళనాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా టి. కృష్ణప్ప,సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ పాలకుల విధానాల కారణంగా రైతులు,కౌలు రైతులు,గ్రామీణ చేతివృత్తి దారుల స్థితిగతులు రోజురోజుకూ దిగజారుతున్నాయని ఆవేదన చెందారు. రుణభారం అధికమై గత్యంతరం లేక అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు.వ్యవసాయ సంక్షో భానికి మూల కారణాలను విశ్లేషించి రైతులను రుణగ్రస్తులు కాకుండా కాపాడడంలో పాలకులు విఫలమయ్యారని, వ్యవసా యంలో రైతును నిలబెట్టేందుకు అవసరమైన విధానాలను రూపొందించాల్సిన కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టే దుర్మార్గానికి పూనుకున్నదని విమర్శించారు.డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతాంగ ఉత్పత్తులకు మద్దతు ధరలు దక్కడం లేదని, రైతులు,కౌలు రైతులకు అవసరమైన రుణాలు అందడం లేదన్నారు.జిల్లాలో ఉన్నటువంటి వెలుగల్లు, జురికోన ప్రాజెక్టులలో నీరు ఉన్నప్పటికీ కుడి,ఎడమ కాలువలు పూర్తికాక రైతులకు సాగునీరు అందక అవస్థలు పడుతున్నారన్నారు. మామిడి,అరటి, టమోటా,బొప్పాయి లాంటి పంటలను భద్రపరచుకోవడానికి కోల్డ్ స్టోరేజీలు నిర్మించి రైతులను ఆదుకోవడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.ఈ నేపథ్యంలో రైతు సదస్సులు జరుగుతున్నాయని రైతులు వ్యవసాయ మద్దతు దారులు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎం. అష్రఫ్‌అల్లి,జి.రఘునాథ్, పి.నారాయణస్వామి, ఎస్.తంబయ్యశెట్టి,ఉత్తన్న రామచంద్ర,రియాజ్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు వందేళ్లు

**ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొదటి బ్యాంకు ఇదే..**

**రూ.76 కోట్లకు చేరిన డిపాజిట్లు...**

**ఏటీఎం ద్వారా ప్రజలకు ఎంతో సౌకర్యం**

**జి.ఏ రవిచంద్రన్, పివి ప్రసాద్‌ల వెల్లడి**

**విశాలాంధ్ర-మదనపల్లె:** మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఏర్పాటు చేసి వందేళ్లు అయిందని సహకార శాఖ అధికారి, పర్సన్ ఇంచార్జ్ జిఏ రవిచంద్రన్, ముఖ్య కార్యనిర్వణాధికారి పివి ప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణంలోని టౌన్ బ్యాంక్ ముఖ్య కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వందేళ్ళ బ్యాంకు ఏర్పాటు, ఆర్థిక లావాదేవీలు, డిపాజిట్లు, ఖాతాదారులు, బ్యాంకు టర్నోవర్, ఇన్కమ్ టాక్స్ చెల్లింపు, ఖాతాదారుల రుణములు గురించి తెలియజేశారు. మదనపల్లి టౌన్ బ్యాంకును 1924 జూన్ 24న స్వర్గీయ గంగారపు పెద్దప్ప రెడ్డి స్థాపించారన్నారు. అప్పటి బ్రిటిష్ పాలనలో ఉన్న సహకార చట్టముల ప్రకారం ఈ బ్యాంకు స్థాపించినట్లు పేర్కొన్నారు.1987లో ఎస్బిఐ ద్వారా బ్యాంకింగ్ లైసెన్స్ అనుమతి పొందడం జరిగిందని చెప్పారు. 1957లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నీలం సంజీవరెడ్డి బ్యాంకు భవనాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. రూ. 410 షేరు ధనంతో అప్పటిలో 30 మంది సభ్యులతో ఈ బ్యాంకు ప్రారంభించగా ప్రస్తుతం ఏ క్లాస్ సభ్యులు 3441 మంది ఉన్నట్లు తెలిపారు.

1924 నుండి 1942 వరకు గంగారపు పెద్దప్ప రెడ్డి చైర్మన్ గా కొనసాగారని వెల్లడించారు.ఆ తరువాత చైర్మన్లుగా సి రామిరెడ్డి, టిఎన్ విశ్వనాథ్ రెడ్డి, టీఎన్ రఘురామిరెడ్డి, ఆర్ వి కృష్ణకుమార్, ఆర్మీ విజయ్ కుమార్, నాదెళ్ల విద్యాసాగర్ కొనసాగినట్లు చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తొలి బ్యాంకుగా, రాయలసీమలో రెండవ బ్యాంకుగా టౌన్ బ్యాంకు రికార్డు సృష్టించిందని తెలిపారు. రాష్ట్రంలోనే ఉత్తమ బ్యాంకుగా గుర్తింపు పొందడం జరిగిందన్నారు. బ్యాంకు డిపాజిట్లు ఇప్పటి వరకు రూ.76 కోట్లకు చేరిందని చెప్పారు.కరోనా సమయంలో బ్యాంకు రుణాలను ఆన్ లైన్ ద్వారా అందించి తోడ్పాటు ఇచ్చినట్లు తెలిపారు.గత నాలుగేళ్లుగా పాలక వర్గం లేనప్పటికీ బ్యాంక్ పర్సన్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన కే చంద్రశేఖర్ రెడ్డి,ఎం శ్యాం ప్రకాష్ రెడ్డి, జిఏ రవిచంద్రన్ సహ కారంతో బ్యాంకు కార్యకలాపాలు దిగ్విజయంగా సాగించినట్లు తెలిపారు. త్వరలోనే పాలకవర్గం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషకి తెలిపామన్నారు. చెక్ ట్రాన్సాక్షన్ సిస్టం(సిటిఎస్ ) రాష్ట్రంలోనే తొలిసారిగా మదనపల్లి టౌన్ బ్యాంకులో ప్రారంభించినట్లు చెప్పారు. ఏటీఎంలను స్థాపించి ప్రజలకు ఎంతో సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. త్వరలోనే వందేళ్ళ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు.

## దళిత అధికారులను బెదిరించడం మంచిది కాదు

మాల మహా నాడు ప్రధాన కార్యదర్శి తాళ్ల వినోద్ కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గ్రేటర్ రాయలసీమ సంఘం పేరుతో ప్రభుత్వ శాఖ ల్లోని దళిత అధికారు లను బెదిరిస్తూ ప్రజా సంఘాలకు చెడ్డపేరు తీసుకు వస్తున్న కారు అంజనేయులు తక్షణమే తన తీరును మార్చుకోవాలని మాల మహానాడు ప్రధాన కార్యదర్శి తాళ్ల వినోద్ కుమార్ సూచించారు. గురువారం ఈ సందర్భంగా కడప నగరంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంజ నేయులు గత చరిత్ర ఏమిటన్నది అందరికీ తెలిసిందేనన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే దళిత అధికారులు టార్గెట్ చేసుకుని బ్లాక్ మెయిల్ వ్యవహారాలకు తెరతీయడం దారుణమ న్నారు. ఆయా అధికారులను లక్షలాది రూపాయలు డిమాండ్ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రత్యేకంగా ఒక వాట్సాప్ గ్రూపు సృష్టించి బ్లాక్ మెయిల్ కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకున్న విషయంపై తమకు పక్కా సమాచారం ఉందన్నారు. నాకు ఎక్కడైనా సరే రెండు సెంట్ల భూమి ఉంటే మీకు రాసిస్తానని చెబుతున్న ఆయన ఆస్తిపాస్తులు గమనిస్తే కళ్లు బైర్లు కమ్ముతాయ న్నారు. కడప నగరం ఆర్కేనగర్, ఎల్ఎం కాలనీ, బద్వేలుతోపాటు ఇతర అనేక ప్రాంతాల్లో భూములు ఎలా సంపాదించారో అంజ నేయులు చెప్పాలన్నారు. తమకు ఉన్న సమాచారం మేరకు 40%- %50 ఎకరాలు ఆయనతోపాటు ఆయన బినామి పేర్లపై ఉందన్న విషయంపై తమకు పూర్తి సమాచారం ఉందన్నారు. తన కుమార్తె మౌనిక పేరుతో ఎకరా 90 సెంట్ల భూమి ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. తాను చేసే బ్లాక్ మెయిల్ పనులకు ప్రజా సంఘాల పేరును జత చేసి తన కార్యకలాపాలు కొనసాగించడం దారుణ మన్నారు. కారు అంజనేయులు తాము చెప్పినట్లు ఆ స్థలాల తనవి కావని చెబితే ఆ స్థలాల వివరాలను ప్రభుత్వ అధికారులకు తెలియ జేసి వాటిని పేద దళిత వర్గాలకు అందేందుకు ఏ పోరాటానికైనా తాము సిద్ధమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రామాంజి ఇమ్మానియేలు, ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొట్టం సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, బి సి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు పై. గోపాల్, రాష్ట్ర కోశాధికారి ఎస్. అంజనేయులు, పలువురు మాల మహానాడు ప్రతినిధులు, దళిత నేతలు పాల్గొన్నారు.

## ఉచిత ఉర్దూ టెట్ శిక్షణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఇన్ మైనారిటీస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనా రిటీ విద్యార్థులకు ఉచితంగా టెట్ శిక్షణ ఇవ్వనుంది. ఈ శిక్షణ కార్యక్రమం ఆగష్టు 1 నుండి 45 రోజుల పాటు కడప నగరంలోని డాజలింగ్ టాలెంట్ అకాడమి నందు కొనసాగుతుందని కోర్సు కోఆర్డినేటర్ గౌస్ ఆజం తెలిపారు. శిక్షణ అనంతరం ఉచిత మెటీరి యల్ కూడ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని మరింత సమాచారానికి 8374241829 కు సంప్రదించాలన్నారు.

## పశువులకు వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పశువులకు వ్యాధి నివారణ టీకాలను అందిస్తున్నట్లు జమ్మలమడుగు పశు వైద్యాధికారిణి దస్తగిరెమ్మ తెలిపారు. గురువారం జమ్మలమడుగు మండల పరిధిలోని చలివెందుల దేవగుడి శుభమంచిపల్లె గ్రామాలలో ఉచిత ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఆగస్టు 18వ తేదీ వరకు మండలంలోని పశువులకు వ్యాధి నివారణటీకాలు అందిస్తున్నామన్నారు. పశువుల్లో ముద్ద చర్మ వ్యాధి వ్యాప్తి చెందకుండా పోషకులు పశువుల పాకల శుభ్రత పాటించాలన్నారు. వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలను రైతులకు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాలలో కూబింగ్

ఎర్రచందనం దుండగులపై ప్రత్యేక నిఘా

ఎంతటి వారైనా స్మగ్లింగ్ పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవు

సిద్దవటం ఫారెస్ట్ రేంజర్ అధికారి కళావతి

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి సారథ్యంలో గురువారం కడప ఫ్లైయింగ్ స్క్వాడ్ సిబ్బంది సిద్దవటం అటవీ శాఖ సిబ్బంది రెండు స్పెషల్ టీం గా ఏర్పడి నాలుగు ఫారెస్ట్ బీట్ లలో సమస్యాత్మక ప్రదేశాలలో భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఎర్రచందనం తరలి పోకుండా దుండగులపై ప్రత్యేక నిఘాఏర్పాటు చేసి క్యూబింగ్ నిర్వహిస్తున్నామని అటవీ ప్రాంతంలో ఎక్కడ స్మగ్లింగ్ ఆనవాళ్లు కల్పించలేదని ఇటువంటి తనిఖీలు మరి కొన్ని రోజులు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ ఎఫ్ ఆర్ ఓ, నయీమ్ ఆలీ, డిప్యూటీ రేంజర్ ఓబులేసు ఫ్లైయింగ్ స్క్వాడ్ ఎఫ్ ఎస్ ఓ నాగరాజు, గొల్లపల్లి బీట్ ఆఫీసర్ పెంచల రెడ్డి బేస్ క్యాప్ సిబ్బంది ప్రొడక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ క్రమశిక్షణతో చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం లోని చెత్తను సేకరించి కార్మికులు క్రమ శిక్షణతో చేసి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఇన్చార్జ్ కమిషనర్ మరియు అడి షనల్ కమిషనర్ కె. రాకేష్ చంద్రం అన్నారు గురువారం మార్నింగ్ విజిట్ లో భాగంగా చెన్నూరు బస్టాండ్ కృష్ణ సర్కిల్ మాసాపేట సర్కిల్ ఉక్కాయిపల్లి గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వినాయక నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో సంబంధిత శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా చెన్నూరు బస్టాండ్ వద్ద శానిటేషన్ విభాగ పారిశుద్ధ కార్మికుల యొక్క హాజరు పట్టికలను పరిశీలించారు. పరిస్థితి కార్మికులకు కేటాయించినటువంటి యూనిఫామ్ వారి పనిముట్లను తప్పనిసరిగా ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండిన కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. అనంతరం కృష్ణ సర్కిల్ వద్ద నుండి మాసాపేట సర్కిల్ వరకు జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఉక్కాయిపల్లి నందు ఉన్నటువంటి గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీ లించారు. ప్రతివాహనం కూడా వారికి కేటాయించిన ప్రాంతాలను తప్పనిసరిగా తిరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశం చారు. ఈ పర్యటనలో సంబంధిత శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుత్తా నరసింహారెడ్డిని కలసిన స్టేట్ నాయకులు మౌలా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు కమలాపురం మాజీ ఎమ్మెల్యే పుత్తా నరసింహారెడ్డి ని గురువారం రైల్వేకోడూరు టీడీపీ సీనియర్ నాయకులు స్టేట్ ముస్లిం మైనారిటీ నాయ కులు మౌలా పఠాన్ కలసి శాలువా కప్పి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లింలకు సంబంధించిన కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకుపోయి వివరించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి అన్యాయం జరుగుతుందన్నారు. ముస్లింలకు న్యాయం చేయాలని కోరారు.ముస్లింల సమస్యలపై, పదవులపై ఎంపిలు, ఎమ్మెల్యేలు, నియో జకవర్గ ఇన్చార్జిలు అందరు కలిసి చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ముస్లింలు అందరికీ న్యాయం చేస్తామని పుత్తా నరసింహారెడ్డి హామీ ఇచ్చారని మౌలా తెలిపారు. పార్టీ కోసం నిజాయితీగా జెండా పనిచేసిన ముస్లింలు అన్ని రకాలలుగా ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఇబ్బందుల్లో ఉన్న పార్టీ సభ్యులను ఆదుకోకపోతే భవిష్యత్తు లో పార్టీకి నష్టం కలుగుతుందన్నారు. 5 సంవత్సరాలలో పార్టీ కార్యకర్తలు మానసికంగా, ఆర్థిక పరంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.

## సమస్యలపై దళితుల ఫిర్యాదు : మీకు అండగా ఉంటా

విందుకు హాజరైన సుగవాసి హామీ

(విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండలం మాధవరం మేజర్ గ్రామపంచాయితీలో గురువారం శీతల గంగమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవ సందర్భంగా తెదేపా నేత రాజా రామ్ ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు చెంచయ్య నాయుడు రాజశేఖర్ యాదవ్ పార్ల శ్రీనివాసులు పలు బూత్ కమిటీ సభ్యులు కమిటీ అధ్యక్షులు హాజరయ్యారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి మాట్లాడుతూ ఎస్ కే ఆర్ నగర్ దళితులకు భూములు ఇస్తామని కొంతమంది వారి వద్ద నుండి నగదు వసూలు చేసినట్టు నా దృష్టికి తీసుకొచ్చారని

సమగ్ర విచారణ చేసి వారి పైన చర్యలు పార్టీ క్రమశిక్షా పరంగా చర్యలు తీసుకుం టామని అలాగే వారి ఫోన్ నెంబర్లు అందించారని విచా రణ జరిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఎంతటి వారైనా కూడ ఉపేక్షించేది లేదని అన్నారు.

## అంబేద్కర్ భవనం నిర్మాణానికి స్థలం మంజూరు చేయండి

విశాలాంధ్ర-పీలేరు: అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయాలని మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుణ్ణం నారా యణ ఆధ్వర్యంలో మాల మహానాడు ఐక్యవేదిక సభ్యులు స్థానిక తహసిల్దార్ ను వినతి పత్రం ద్వారా సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు మండలం గూడరేవుపల్లి పంచాయతీ సర్వేనెంబర్ 200/3 లో 53 సెంట్లు తమ కమిటీ తరపున అంబేద్కర్ భవన నిర్మాణం స్థలం కొరకు కలెక్టర్లు తాహసిల్దార్లకు ఎన్నో సార్లు విన్నవించిన స్పందించడం లేదని వెంటనే స్థలాన్ని మంజూరు చేయాలని మాల మహానాడు ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు.

## చేనేతకు కేంద్రం 200 వందల కోట్లు కేటాయించడం బాధాకరం

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు.ఓర్సు వీర భాస్కర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చేనేత రంగం పై వివక్ష గురించి భారతదేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద పారిశ్రామిక రం గం చేనేత అనిఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు.ఓర్సు వీర భాస్కర్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లా డుతూ. భారతదేశ స్వతంత్ర పోరాటంలో కీలక ఘట్టం అయిన విదేశీ వస్త్ర బహిష్కరణ ఉద్యమంలో చేనేత రంగం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర వార్షిక బడ్జెట్లో 200 కోట్లకు మించి బడ్జెట్లో పెట్టిన దాఖలు లేవు అన్నారు. నిన్న 2024 జులై 23వ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా 200 కోట్లు మాత్రమే చేనేతరంగానికి కేటాయించడం చాలా బాధాకరం అన్నారు.రాజకీయ రంగంలో కానీ వ్యాపారంగంలో కానీ ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మా చేనేత రంగాన్ని గుర్తింపు లేదన్నారు. అదరించడం లేదు గత పది సంవత్సరాలలో చేనేత కార్మికులు వందల మంది పనులు లేక రోజు గడవక ఈ మధ్య కాలంలో ఆకలి తోచావులతో ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకొని పాపన పోలేదని అన్నారు. ఇప్పటికైనా చేనేతలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదుకోవాలని కోరారు.

## నూతన వస్త్రాలయ దుకాణాలు ప్రారంభోత్సవం చేసిన సుగవాసి

ఘనంగా సత్కరించిన వస్త్రాలయ అధినేత షేక్ చాన్ భాషా

విశాలాంధ్ర- సిద్దవటం : మండ లంలోని మాధవరం మేజర్ గ్రామ పంచా యతీలో గురువారం రాజంపేట నియోజకవర్గం ఇం చార్జ్ సుగవాసి బాలసుబ్ర మణ్యం నూతన వస్త్రాలయ షాపింగ్ ప్రారంభోత్సవం చేశారు ఆయనకు

వస్త్ర దుకాణాల అధినేత షేక్ చాన్ బాషా ఘనంగా శాలువతో సత్కరించి గజమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఆహ్వాని మన్నించి ప్రారంభోత్సవానికి వచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ సుగ వాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కృషి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మండల పరిధిలో ఉన్న కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని ఏ సమస్య వచ్చినా కూడా వెంటనే తెలియజేయాలని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త కూడా నన్ను కలవచ్చని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ కార్యదర్శి అందూరి నాగ ముని రెడ్డి ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జింక శివ బండి ఓబులేసు, ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, చెంచయ్య నాయుడురాజశేఖర్ యాదవ్, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి,పార్ల శ్రీనివాసులు, గంగా నందరెడ్డి వీరనాల రామచంద్రయ్య రామ్మోహన్ నాయుడు తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

## టౌన్ అధ్యక్షులుగా నార్జాల మురళి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కాపునాడు కోడూరు టౌన్ అధ్యక్షులుగా నార్జాల మురళి ని కాపునాడు రాష్ట్ర కార్యదర్శి కటికం సుబ్రమణ్యం నియమించారు.కటికం మాట్లాడుతూ మురళి చేసిన సేవలను గుర్తించి కాపునాడు టౌన్ అధ్యక్షులు గా నియ మించామన్నారు.మురళి మాట్లాడుతూ కాపులకు అందరికీ అందుబాటులో ఉంటూ సమన్వయంగా పనిచేసి కాపునాడు ను బలోపేతం చేస్తానన్నారు.అందరి సహాయ సహకారాలతో కాపు నాయకుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కాపునాడు లక్ష్యాలు సాధనే నా లక్ష్యం అని పేర్కొన్నారు. కాపులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో నేరుగా ప్రవేశం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నైతిక విలువలతో కూడిన అత్యుత్తమ బోధనకు నిలయం మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ అని ప్రిన్సిపాల్ పి.గురుమూర్తి రెడ్డి స్థానిక మీడియాకు తెలిపారు.అందుకు ఉదాహరణ కళాశాల ప్రారంభించిన మొదటి బ్యాచ్ లోనే "కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బ్రాంచ్ విద్యార్థి అనంత సేన 96% మార్కులు సాధించడమేనని గుర్తు చేశారు. పదవ తరగతి ఉత్తీర్ణులై పాలిసెట్-24 రాయని వారికి కూడా జూలై 31వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ ద్వారా నేరుగా మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ లో డిప్లమా కోర్సులకు ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో కంప్యూటర్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, సివిల్, మెకానికల్, కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచీలకు అనుమతి ఉందని తెలిపారు. అనుభవజ్ఞులైన బోధన సిబ్బందితోపాటు హాస్టల్ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు.మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ లో చేరితే డిప్లమా పూర్తి అయిన విద్యార్థులకు ఉద్యోగ కల్పనకు తోడ్పడుతామని, అలాగే బీటెక్ లో చేరుటకు ఈసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత కోచింగ్ కూడా ఇస్తామని తెలిపారు. మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ లో చేరి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని తెలిపారు.

## బీజేపీ విప్‌గా 'ఆది'



విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డిని ఆ పార్టీ విప్‌గా శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. గత టీడీపీ ప్రభుత్వం ఆదినారాయణరెడ్డి మంత్రి గా కూడా పనిచేశారు. ప్రస్తుతం ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి పక్షాన భాజపా ఎమ్మెల్యే గా పోటీ చేసి సుమారు 17వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందిన సంగతి విదితమే. ప్రస్తుతం ఆదినారాయణరెడ్డి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగు తున్నారు. ఇకపై బీజేపీ పక్షాన ఆదినారాయణరెడ్డి అసెంబ్లీలో విప్‌గా వ్యవ హరించనున్నారు. కాగా బీజేపీ విప్‌గా ఆదినారాయణ రెడ్డిని ప్రకటించడం పట్ల ఈ ప్రాంతానికి చెందిన బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి నారాయణను కలిసిన మాజీ మున్సిపల్ చైర్మెన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వెలగపూడి లోని రాష్ట్ర సచివాల యం నందు పురపాలక మరి యు పట్టణాభివృద్ధి శాఖ మం త్రి పొంగూరు నారాయణను ప్రొద్దుటూరు మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఆయనతో కాసేపు పలు విశయాలపై చర్చించారు.

# పోస్ యాక్ట్ 2013 చట్టంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ప్రతి ఒక్క మహిళ పోస్ యాక్ట్ 2013 అవగాహన చట్టాలపై పెంచుకోవాలని తాహశీల్దార్ శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి శివ మల్లేశ్వరప్ప ఐసిడిఎస్ సిడిపిఓ సావిత్రమ్మ కలసి సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిం చారు. ఈ సమావేశానికి అధ్యక్ష వహించిన ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చాయని వాటిని చట్టాలు అవగాహనపై ప్రజలకు వివరించాలని పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ గ్రామ సమరక్షరాలకు) (మహిళ పోలీస్) వీఆర్వోలు అంగన్వాడి సూపర్వైజర్లు వారి సిబ్బంది వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులువివిధ శాఖ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. వారికి చట్టాల పైన అవగాహన కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ప్రాంతాలలో జరుగుతున్న మహిళల పట్ల హత్యాచారాలు లైంగికవేధింపులు జరుగుతున్నాయని వాటిని అరికట్టే విధంగా ప్రత్యేక చట్టాలను మహిళలకు కల్పించిందని ఈ చట్టాలను ప్రజలకు కల్పించే విధంగా గ్రామస్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయి వరకు అవగాహనను కల్పించాలని 1997 సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బన్వరి దేవి అనే మహిళ ఉద్యోగ పోరాటం చేసింది2013 మహిళలకు ఒక చట్టాన్ని ఉద్యమ రూపంగా తెచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ చట్టాలు అమలయ్యే విధంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది గుర్తించి మహిళల చట్టాలను మహిళల పట్ల వేధింపులు ఉండరాదని వారు తెలిపారు కార్యాలయంలో పనిచేసే మహిళా సిబ్బందిని ఇబ్బందులు గురిచేయొద్దని వేధింపులు కూడా గురి చేయ కూడదని ప్రత్యేక చట్టాలను వస్తున్నాయన్నారు వాటిని అమలయ్యే విధంగా ప్రతి ఒక్కరం పాటుపడాలని గ్రామీణ ప్రాంతాలలో మహిళలను వేధింపులు జరుగుతు న్నాయని వాటి కట్టే విధంగా చూడాలని మహిళలను పురుషులతో సమానంగా చూసినప్పుడే రాష్ట్రాలు దేశాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు ప్రభుత్వ కాలేజీలు పాఠశాలల్లో బస్టాండ్లలో మహిళలను బ్లాక్ మెయిలింగ్ల వేధింపులు కాకుండా చూడాలని మానవత్వంగా అందరం మహిళలకు రక్షణ కల్పించాలని మనసులో సమానత్వం పాటించినప్పుడే ఆ ప్రాంతాలు గ్రామాల్లో అభివృద్ధిలో ఉంటాయన్నారు గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్ల పుట్టిందని వేధింపులు వారిపై కక్ష సాధింపులు చేసిన ఘటన చర్యలు ఉంటాయని అలాంటి ఏమన్నా ఉన్న కమిటీ దృష్టికి తేవాలని కమిటీలు ఏర్పాట్లను చేస్తామని ఐసిడిఎస్ అధికారులు దృష్టి తెలపాలని కోరారు ఈ కార్యక్ర, ఈవోపిఆర్డి జాన్ కెనడి, అంగన్వాడి సూపర్వైజర్లు, శారదా దేవి, ప్రత్యూష, మండల అభివృద్ధి అధికారి, పుల్లయ్య, ఏయస్ఐ, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది మహిళా పోలీసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలు ఎప్పుడో? తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: సూపర్ సిక్స్ పథకాలను ఎప్పటినుండి అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేత,మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యన్ తులసి రెడ్డి సూటిగా ప్రశ్నించారు. గురువారం వేంపల్లిలోఅయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్ 6 పథకాలు ప్రధాన కారణం అన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 43 రోజులయిందని .ఈ 6 పథకాలలో ఒక్క పథకం అదీ సామాజిక ఫించన్ల పథకం మాత్రం అమలయిం దన్నారు. మిగతా 5 పథకాలు అమలు కాలేదన్నారు. .ఎప్పటినుండి అమలవుతాయో కూడా ప్రభుత్వం చెప్పలేదని తెలిపారు. .ఈ పథకాలు నిరుద్యోగ యువతకు నెలకు రు 3 వేల నిరుద్యోగ భృతి. .తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15,000లు .ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం క్రింద ఏటా రు 20,000లు ఆర్థిక సాయం. ప్రతి మహిళకు నెలకు రూ 1500లు .( 19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు) ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. .బిసి,ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్. ఈ 5 పథకాలు అమలు కాలేదన్నారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి ప్రభుత్వం పదేపదే మాట తప్పుతోందని .స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి అని మ్యానిఫెస్టోలో పేర్కొందని ఆ మేరకు .9-7-2024 న విడుదల చేసిన జీవో 29 లో విద్యార్థి బదులు తల్లి అని పేర్కొందన్నారు. .దీనిపై విమర్శలు రాగానే లేదు లేదు పొరపాటు జరిగిందని .ప్రతి విద్యార్థికి ఇస్తామని ప్రభుత్వం చెప్పింది.ఇప్పుడేమో వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేస్తామంటోంది.ఇది మోసం. మాట తప్పడం అవుతుందని తులసి రెడ్డి ధ్వజ మెత్తారు. తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుండే అమలు చెయ్యాలని,సూపర్ 6 పథకాలను ఎప్పటినుండి అమలు చేస్తుందో ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్ తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒరిగింది శూన్యం

విశాలాంధ్ర-రాయచోటి: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు ఒరిగింది శూన్యమని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లో తన కార్యాలయంలో బడ్జెట్‌ను ఉద్దేశించి బుధవారం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రానికి బడ్జెట్‌తో మేలు జరిగిందని సంకలు గుద్దుకోవడం అమాయకత్వం అన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 15 వేల కోట్లు అన్నారు. అయితే బడ్జెట్ నుంచి ఇస్తున్నారా లేక ఇతర సంస్థల నుంచి అప్పుగా రాష్ట్రానికి ఇప్పిస్తున్నారా అనే విషయం స్పష్టంగా లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇప్పటివరకు నష్టపరిహారమే ఇవ్వలేదని, ఇలాంటి పరిస్థితుల్లో పోలవరం ప్రాజెక్టు ఎలా పూర్తవుతుందని రమేష్ కుమార్ రెడ్డి ఎద్దేవ చేశారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమాత్రం మేలు చేకూరలేదన్నారు. రైల్వే జోన్ కానీ, కడప టు బెంగుళూరు రైల్వే లైన్ విషయాల పైన ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమన్నారు. టిడిపి నాయ కులు రాష్ట్రానికి ఎంతో మేలు జరిగిందని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఈనెల 28వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు జమ్మలమడుగు పట్టణం లోని రిపబ్లిక్ క్లబ్ నందు దేవగుడి శంకర్ రెడ్డి,సుబ్బరామిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈ శిబిరం నందు క్యాన్సర్, గుండె, బిపి,షుగర్,కీళ్లు మరియు ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వ్యాధులతో మరియు ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్న వారికి అనుభవం ఉన్న వైద్యనిపుణులతో చికిత్స శిబిరం నిర్వ హించబడుతుందని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు చికిత్స చేసుకొని అవసరమైన వారికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితముగా శాస్త్ర చికిత్స చేయబడునని తెలిపారు. కావున జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలం దరూ ఆదివారం జరిగే ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవా లని వారు తెలిపారు.

## నేడు దర్గా స్వామీజీ 94వ జయంతి

విశాలాంధ్ర-రామాపురం.: మండలం లోని నీలకంఠ రావు పేట సమీపన గల శ్రీ సాయి నగరం లో వెలిసిన శ్రీ దర్బార్ దర్గా స్వామీజీ 94వ జయంతి శుక్రవారం నిర్వహిస్తున్నట్లు దర్బార్ సాయి భక్తులు ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలకు మండలం లోని కాకుండా జిల్లా స్థాయిలో భక్తులు అధికంగా హాజరవు అవు తారని కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం మహాసమాధికి విశేషంగా అభిషేకాలు పూజలు నిర్వ హించి అనంతరం ఉత్స వానికి వచ్చే భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు ఉంటుందని స్వామి భక్తులు తెలిపారు. ఈ ఉత్సవా లలో భక్తులు పాల్గొని విజయవంతం చేయా లని వారు కోరారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
కడపజిల్లా కడప సిటి, ఒంటిమిట్ట, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు, ఖాజీపేట
అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, సంబేపల్లి, వీరబల్లి, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, ములకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9985589444